# అభివృద్ధి ప్రదాతను ఆదరించండి

- పథకాల అమల్లో తెలంగాణ నంబర్‌వన్
- బీఆర్‌ఎస్ పాలనలో సబ్బండవర్గాలకు న్యాయం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్



పోతుగల్‌లో డబుల్ బెడ్రూం లబ్ధిదారుకు ప్రొసీడింగ్ అందజేస్తున్న వినోద్‌కుమార్

ముస్తాబాద్/ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 8: తొమ్మిదేండ్ల పాలనలో సీఎం కేసీఆర్ తెలంగాణను అన్నింటా అగ్రగామిగా నిలిపారని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ కొనియాడారు. చేసిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రభుత్వాన్ని ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. తెలంగాణ ఉద్యమ నినాదాలైన నీళ్లు, నిధులు, నియామకాలు కేసీఆర్ పాలనలో సాకారమవుతున్నాయని చెప్పారు. బృహత్తరమైన కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి కోటి ఎకరాలకు సాగునీరందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నారని చెప్పారు. ఆదివారం ఆయన రాజన్నసిరిసిల్ల జిల్లా ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, సిరిసిల్ల మండలాల్లో పర్యటించారు. ఆయాచోట్ల జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, ఆర్బీఎస్ జిల్లా కోఆర్డినేటర్ గడ్డం నర్సయ్యతో కలిసి అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. సిరిసిల్ల సమీకృత కలెక్టర్ కార్యాలయంలో 120 మంది మైనార్టీ లబ్ధిదారులకు రూ. లక్ష సాయం చెక్కులు, ముస్తాబాద్ రైతు వేదికలో 58 మందికి కల్యాణలక్ష్మి, 420 మంది ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఎల్లారెడ్డి మండలం ఆగ్రహారంలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. సర్పంచ్ మునిగే అమృతను చైర్‌లో కూర్చోబెట్టి అభినందించారు. ఆయాచోట్ల వినోద్ మాట్లాడారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తు న్న పథకాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాపీ కొడుతున్నదని ఆరోపించారు. సీఎం కేసీఆర్ సబ్బండ వర్గాల అభ్యున్నతికి విప్లవాత్మక పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. సామాన్యులకు కార్పొరేట్ వైద్యం, నిరుపేద పిల్లలకు వైద్య విద్య అందించే లక్ష్యంతో జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. మహిళలు ప్రభుత్వ ఫలాలను అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి సీఎం కేసీఆర్ సానుకూలంగా ఉన్నారని చెప్పారు. త్వరలో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమం మా బాధ్యత

- సీఎం కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం ప్రశాంతం
- మంత్రి గంగుల కమలాకర్



మంత్రి గంగుల, మేయర్ సునీల్‌రావును గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

కార్పొరేషన్, అక్టోబర్ 8 : కరీంనగర్ అభివృద్ధి.. ప్రజల సంక్షేమం తమ బాధ్యత అని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. ఆదివారం నగరంలో మేయర్ యాదగిరి సునీల్‌రావుతో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. మొదట నగరంలోని 45వ డివిజన్ శనివారం అంగడి సమీపంలో రూ.1.20 కోట్ల నిధులతో నేతబజార్ ఆవరణలో పలు అభివృద్ధి పనులు, 15వ డివిజన్ మార్కండేయనగర్‌లో పద్మశాలి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు, 16వ డివిజన్ పద్మనగర్ మానేరు డ్యాం సమీపంలో ఎకరా స్థలంలో రూ.50 లక్షల నిధులతో పద్మశాలీ సంఘం భవన నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం 44వ డివిజన్ శర్మనగర్‌లో పలు అభివృద్ధి పనులు, 47వ డివిజన్‌లోని గాయత్రీనగర్‌లో పలు అభివృద్ధి పనులు, 54వ డివిజన్ కశ్మీర్‌గడ్డ ప్రాంతంలో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. గత కాంగ్రెస్, బీజేపీ పాలకుల చేతిలో కరీంనగర్ ఎలా ఉండేదో తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఎలా మారిందో ప్రజలు గమనించాలన్నారు. గత పరిపాలనలో కరీంనగర్ అభివృద్ధికి నోచుకోలేదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.వేల కోట్లు తెచ్చి నగరాన్ని అన్ని రంగాల్లో గొప్పగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఏ డివిజన్‌లో చూసినా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, దీనిని నిరంతరంగా కొనసాగిస్తామన్నారు. చక్కటి లైటింగ్‌తో రాత్రి జిగేల్‌మంటుందన్నారు. ప్రస్తుతం రూ.133 కోట్లతో పెద్ద ఎత్తున మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టామని, వచ్చే రెండు నెలల్లో పూర్తి చేసి మరింత సుందరంగా తయారు చేస్తామన్నారు. మళ్లీ ఎన్నికల సమయం వచ్చిందని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు అధికారం అప్పగిస్తే మళ్లీ అభివృద్ధి కుంటుపడి మన బిడ్డల భవిష్యత్ అంధకారమవుతుందన్నారు. తమది సెక్యులర్ ప్రభుత్వమని, సీఎం కేసీఆర్ పాలనలో హిందూ, ముస్లిం, సిక్కు వంటి అన్ని కులమతాల ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ మళ్లీ మతాల పేరుతో చిచ్చులు రేపే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. ఆ పార్టీల నాయకులు కేవలం ఎన్నికల సమయంలోనే కనిపిస్తారని, ఓట్లు వేయించుకొని మొహం చాటేస్తారని, వారు ఎన్నికల కోసం బట్టలు తీసి ఇస్త్రీ చేస్తున్నారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తాము ఎన్నికలతో సంబంధం లేకుండా ఎప్పుడూ ప్రజల మధ్యలోనే ఉంటామన్నారు. మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. మేయర్ యాదగిరి సునీల్‌రావు మాట్లాడుతూ మంత్రి గంగుల కమలాకర్ నాయకత్వంలో రూ.వేల కోట్ల నిధులతో నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఇది ఇలాగే కొనసాగాలంటే మళ్లీ నాలుగోసారి గంగుల కమలాకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నగరాధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు పిట్టల వినోద శ్రీనివాస్, నాగసముద్రం జయలక్ష్మి, బోనాల శ్రీకాంత్, మెండి శ్రీలత చంద్రశేఖర్, షర్ఫొద్దీన్, ఇఫ్రాతహరీన్ అఫీనా, స్థానికులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేశాం



తహసిల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

- డబుల్ బెడ్రూం ఇండ్లతో ఆత్మగౌరవాన్ని నిలబెట్టాం
- అర్హులందరికీ గృహలక్ష్మి కింద సాయం చేస్తాం
- మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి, అక్టోబర్ 8: స్వరాష్ట్రంలోనే పేదల సొంతింటి కలను సాకారం చేశామని, ఆత్మగౌరవంతో బతకాలనే సీఎం కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇస్తున్నారని మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్‌లో రూ.1.90కోట్లతో నిర్మించిన 39 డబుల్ బెడ్రూం ఇండ్లను మంత్రి ప్రారంభించారు. బుగ్గారం మండలం సందయ్యపల్లి, చిన్నాపూర్, బుగ్గారం, మద్దునూర్ గ్రామాల్లో రూ.16.10కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల మంత్రికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయాచోట్ల మంత్రి మాట్లాడారు. సొంత స్థలం లేని అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చేందుకు సర్కార్ సిద్ధంగా ఉందన్నారు. స్థలం ఉన్నవారు ఇండ్లు నిర్మించుకునేందుకు గృహలక్ష్మి పథకం కింద సాయాన్ని అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాన్ని నెరవేర్చాలని సూచించారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఉద్ఘాటించారు. సమైక్య ప్రభుత్వాల పాలనలో పల్లెలు చీకట్లో మగ్గాయని, స్వరాష్ట్రంలో ప్రభుత్వం చర్యలతో కొత్త రూపు సంతరించుకున్నాయని చెప్పారు. పల్లెప్రగతి ద్వారా పచ్చదనం, పరిశుభ్రతతో మెరిసిపోతున్నాయన్నారు. కాగా, సందయ్యపల్లిలో రూ.10లక్షలతో నిర్మించనున్న జీపీ భవనానికి శంకుస్థాపన చేశారు. చిన్నాపూర్‌లో రూ.2కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డు, రూ.10లక్షలతో సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించారు. అనంతరం బుగ్గారంలో రూ.8కోట్లతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్, డబుల్ రోడ్డు, డివైడర్లు, సంఘ భవనాలు, రూ.5కోట్లతో సీసీ రోడ్లు, మురుగుకాలువలు, కుల సంఘభవనాలను ప్రారంభించారు. మద్దుపూర్‌లో రూ. కోటితో నిర్మించిన సీసీ రోడ్లు, మురుగుకాలువలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాధినేని రాజమణి, జడ్పీటీసీ బాధినేని రాజేందర్, వైస్ ఎంపీపీ సుచేందర్, మండలాధ్యక్షుడు గాలిపెల్లి మహేశ్, మండల కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ రహమాన్, మండల ఆర్బీఎస్ కన్వీనర్ సత్యనారాయణరావ్, ఆయా గ్రామాల సర్పంచులు ఉన్నారు.

# అర్హులందరికీ గృహలక్ష్మి



గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

- ఏ ఒక్కరూ ఆందోళన చెందవద్దు
- పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలి
- కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు
- లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ

కోరుట్ల రూరల్, అక్టోబర్ 8: అర్హులందరికీ గృహలక్ష్మి పథకం వర్తింపజేస్తామని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రకటించారు. ఏ ఒక్కరూ ఆందోళన చెందవద్దని విజ్ఞప్తిచేశారు. మాటలు చెప్పేవారిని నమ్మవద్దని, పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని ప్రజలను కోరారు. ఆదివారం కోరుట్లలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో మండలంలోని మాదాపూర్‌కు చెందిన 50 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాకముందు పేదలు ఇండ్లు నిర్మించుకొనేందుకు అరిగోసపడ్డారన్నారు. కానీ కేసీఆర్ సర్కారు వేలాది మందికి డబుల్‌బెడ్రూం స్కీం ద్వారా వేలాదిమందికి ఇండ్లు కట్టించి ఇచ్చిందని చెప్పారు. ఇప్పుడు సొంత జాగా ఉండి ఇండ్లు నిర్మించుకోవాలనుకొనేవారికి రూ. 3 లక్షలు అందిస్తున్నదని పేర్కొన్నారు. 2018 వరకు పీఎఫ్ ఉన్న బీడీ కార్మికులకు దసరా కానుక పింఛన్లు ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళల అభ్యున్నతికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి పథకాలు తెచ్చామని పేర్కొన్నారు. అన్నివర్గాలకు మెరుగైన వైద్యమందించేందుకు ఇటీవలే కోరుట్లలో 100 పడకల దవాఖానను ప్రారంభించుకున్నామన్నారు. ఇదంతా మన కండ్ల ముందరే కనిపిస్తున్నదని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్షాల బూటకపు మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కారు గుర్తుకు ఓటేసి తన తనయుడు డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సర్పంచుల ఫోరం గౌరవాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, ఆర్బీఎస్ జిల్లా కోఆర్డినేటర్ చీటి వెంకట్రావ్, ఎంపీటీసీ చేపూరి కృష్ణారెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో ఎక్కల్‌దేవి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ SUNEDGE MARKETING కంపెనీ యొక్క ఆర్గానిక్ ప్రొడక్ట్స్ డైరెక్ట్ సెల్లింగ్ పద్ధతి లో మార్కెటింగ్ చేయుటకు స్టోర్ ఒనర్స్, ఏరియా డిస్ట్రిబ్యూటర్స్,టీం లీడర్స్ కావలెను. సెల్ :6281277956
NTK-322127

కావలెను

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

TO-LET

★ కరీంనగర్ రాంనగర్‌లోని వాటర్ ట్యాంక్ ఎదురులో గల 4 రూంలతో కూడిన 3 పోర్షన్‌లు అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి: సెల్: 6301351451, 7893536645
NTK-316661

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194